**అది ఆరు మంచాలున్న గది. ప్రయివేట్ నర్సింగ్ హోమ్ అవడం మూలాన నీట్‌గా వుంది. ఆరవ మంచం మీద పడుకొని వుంది గంగ. కాసేపు మగత. కాసేపు మెలకువ.**

ప్రక్క బెడ్ మీద అమ్మాయి అప్పటివరకు సన్నగా మూలుగుతున్నదల్లా ఒక్కసారి పెద్ద గొంతుతో ఏడ్వడం మొదలు పెట్టింది. సిస్టర్ పరుగెత్తుకొచ్చింది. "నెప్పులొస్తుంటే ముక్కుతూ కూర్చో. అంతేగాని ఏమిటా అరుపులు వార్డంతా దద్దరిల్లేలాగా" అంటూ కోప్పడి ఇంజక్షనిచ్చి వెళ్ళిపోయింది.

లేదు వాళ్ళాయన. దగ్గరుండి ప్రతి పావు గంటకి ఏదో ఒకటి తినిపిస్తోనో, త్రాగిస్తోనో కనపడుతున్నాడు.

# ఆకాశగంగ

## డాక్టర్ పోత్తినేని వసుంధర దేవి



ఆ మత్తులోనే ఆ అమ్మాయిని ఓదార్చాలని చూసింది గంగ. భర్త వూళ్ళో లేకుండానే కాన్పు నెప్పులొస్తున్నాయిట తనకి. "మీ అమ్మా నాన్న ఉన్నారుగా దగ్గర. మీ ఆయనెందుకు" అమాయకంగా అడిగింది గంగ. "ఆయన దగ్గరుంటే సగం నొప్పులు తీరిపోయినట్టుంటుంది" ఏడుస్తూనే చెప్పిందామ్మాయి. ఏదో నిజం తెలిసిన దానిలా విరక్తిగా నవ్వుకొంది గంగ. ఇచ్చిన పెడేషన్ పూర్తిగా దిగలేదు. కలత నిద్ర. మధ్య మధ్యలో ఆ అమ్మాయి అరుపులు. మెలుకువ. ఉయ్యాల జంపాలలా వుంది పరిస్థితి పెథిడిన్ మత్తుతో.

మూడు మంచాల ప్రక్కన ఉయ్యాలల్లో బుల్లి పాపాయిలు హాయిగా, నిశ్చింతగా నిద్రపోతున్నారు. నాలుగవ మంచం మీద బ్లీడింగ్ కేస్ అట. నాలుగవ మాసం గర్భిణీ. బెడ్ రెస్ట్ కోసం ఎడ్మిట్ చేశారు. అంతకుముందు రెండు సార్లు ఎబార్షన్స్ జరిగాయట. ఈసారి బాత్ రూంకు తప్ప మంచం దిగనివ్వడం లేదు వాళ్ళాయన. దగ్గరుండి ప్రతి పావు గంటకి ఏదో ఒకటి తినిపిస్తోనో, త్రాగిస్తోనో కనపడుతున్నాడు.

పెదాలు, నాలుక దాహంతో విరుచుకుపోతున్నట్లుగా వుంది! నోటికి చల్లటి నీళ్ళు తగలడంతో కళ్ళు విప్పింది గంగ. ప్రక్క మంచం మీది అమ్మాయి తాలూకు మనిషి. తను పట్టి నోరు తడుపుకోవడం చూసిందేమో- నోటికి నీళ్ళ గ్లాసందించింది. కళ్ళు విప్పి కృతజ్ఞతతో చూసింది ఆమెవంక. "కొంచెం ముఖంమీద కూడా చల్లండి" అర్థింపుగా అడిగింది. ఆ చల్లటి నీటితో కొంచెం సేదదీరినట్లుంది. వెధవది

ఇందాకటున్నించి కాసేపు ఆకాశంలో తేల్తున్నట్టు. దబ్బున ఏదో లోయలో పడిపోతున్నట్టు అప్ అండ్ డౌన్. అప్ అండ్ డౌన్ చాలా హీనస్థితి. దౌర్భాగ్య స్థితీను. మెదడు సునిశిత జ్ఞానం పోవడానికి ఏదైనా ఇంజక్షన్ వుంటేబావుండును. మెదడు బ్లంట్ గా పోవాలి. కొన్ని విషయాలే తెలుస్తుండాలి. రోజువారి పనులు మెషిన్ లాగా చేసుకుపోగలగాలి. మనసుకి సంబంధించిన బాధలు. కోపం. ఆవేశం ఏమీ వుండకుండా బ్రెయిన్ సెంటర్సన్నీ డిప్రెస్ అయిపోవాలి. అటువంటి మందు వుంటే ఎంత బావుణ్ణు.

అనాలోచితంగా కాళ్ళవంక చూసుకుంది. కాలి మట్టెలు. మెళ్ళో నల్లపూసలు. ప్రక్కవాళ్ళని. డాక్టరమ్మతో సహా అందరీన్నీ వల్లీ కొట్టించడానికి బాగా ఉపయోగపడినయ్ ఛీ! ఛీ! వెధవ బ్రతుకు. ప్రక్కనమ్మాయి నొప్పులు ఎక్కువవుతున్నట్లున్నయ్. వుండుండి అబ్బా. అమ్మా! అంటూ కేకలు పెడుతోంది. ఇంకో ఆరు మాసాలు ఆగినట్లయితే తనూ ఈ బాధలు పడేదే ఆ వుయ్యాలలోని పాపలాగ పండంటి పాపాయిని కనేదే. అంతేసి నొప్పులు పడితేనే గాని ఆ బిడ్డ తీపి తెలీదు కాబోలు. బాలెంతగా వున్నప్పుడు స్త్రీ ఎంత అందంగా వుంటుంది. పెద్దక్కపురిటి రోజు గుర్తొచ్చింది. ఎర్రటి చీర. తాంబూలంతో పండిన ఎర్రటి నోరు. పాపటోను. నుదుటమీద ఎర్రటి బొట్టు. చేతుల నిండుగ ఎర్రటి మట్టి గాజులు. పాపాయిని వుయ్యాల వూపుతోంటే ఆ రోజు బావ ఎంత తన్మయత్వంతో చూసుకొన్నాడు.

పొత్తికడుపు మీద. తొడలమీద పొడవాటి పులి చారల్లాంటి తెల్లటి మచ్చలు



చిత్రం : బోపూరి రమాదేవి, తిమ్మసముద్రం

మాతృత్వాన్ని చాటి చెబుతూ. పాలతో పుబికిపోయే ఆ స్తనాలు. పాపాయి నిద్ర లేవటం కాస్త ఆలస్యం అయితే రెండు వేపులా పాలతో తడిసిపోయే ఆ జాకెట్టు— గంగ మనసంతా దిగులుతో బయటికి వినిపించకుండా పెద్దగా బావురుమంది.

ఎంత అందంగా అబద్ధమాడింది తను. నర్స్ ట్రెయినింగ్‌కి వెళ్ళాలి "నో ప్రెగ్నెన్సీ" సర్టిఫికెట్ కావాలి. డాక్టరుకి చక్కగా అనుమానం లేకుండా అతికేట్టు చెప్పింది. బరువు దిగిపోయింది. ఒక నిర్ణయానికి వచ్చింది కాబట్టి మనసు తేలిక పడినట్లే వుంది.




బాత్‌రూంకి వెళ్ళాల్సి వుంది. అప్పటి వరకు పడుకొని ఒక్కసారి లేచేసరికి కళ్ళు చీకట్లు కమ్మినయ్. కాసేపు ఏమీ కన్పించలేదు. నెమ్మదిగా లేచి బాత్‌రూం వేపు నడిచింది. వస్తూ చెయ్యి వూరుకోక 5వ నెంబరు రూమ్ తలుపు నెట్టింది. మనోహరమైన దృశ్యం-తొలిచూలు అమ్మాయి బిడ్డకు పాలిస్తోంది. పాలివ్వడం ఆ అమ్మాయికి క్రొత్త. రొమ్ము పట్టి చీకడం వాడికీ క్రొత్త. పెనిమిటి ప్రక్కన కూర్చుని ఇద్దరికీ సంధి కుదర్చడానికి నానా తంటాలు పడుతున్నాడు. మెల్లిగా తలుపు దగ్గరికి లాగి వచ్చి తన మంచంమీద పడుకొంది. నాలుగవ మంచంమీద అమ్మాయికి వాళ్ళాయన పావుగంట క్రితం బత్తాయిరసం ఇచ్చి ఇప్పుడు వేళకివ్వాల్సిన మందులు వేసి. బ్రెడ్ పాలల్లోముంచి సుతారంగా తినిపిసున్నాడు. ఆఅమ్మాయి గునుస్తూ. మారాం చేస్తూ నోటితో అందుకుంటోంది. "ఛీ స్పెషల్ రూం తీసికోకూడదూ? మరీ అంతపబ్లిగ్గానా?" కళ్ళు మూసుకొంది తనకన్నీ ఇవేళ వింతగా. ఆశ్చర్యంగా. అపురూపంగా కనిపిస్తున్నాయి.

ఒక విలువైనదాన్ని పోగొట్టుకున్న దౌర్భాగ్యురాలు- ఒకటేమిటి? సర్వస్వం పోయింది. ఎందుకింత పిరికి పని చేసింది. బిడ్డని కని పెంచుకోలేకపోయింది. లోకాన్ని ఎదిరించయినా బిడ్డను పెంచుదామనే అనుకుంది. కాని. నాలుగు రోజుల క్రిందట వచ్చి తనకు గర్భాదానం ప్రసాదించిన మహానుభావుడు. మహాప్రభువు రాక్షసుడు. అవునూ! రాక్షసికి వికృతి ఏమిటి! తెలుగుకూడామరచిపోతోంది. ప్చ్! ఏరు దాటాక తెప్ప తగలబెట్టిన మహానుభావుడు. కడుపునిండా తిని. చెయ్యి కడిగేసుకున్నంత తేలిగ్గా విదిలించి పారేశాడు. నాలుగు సంవత్సరాలు; ఒకటా! రెండా! కాపురం చేసింది. కాపురమేనా అది? కాపురమే అంటారా? అబ్బ ఏమో? ఏమీ ఆలోచించ బుద్ధి కావడం లేదు. అలాగని గమ్మున వూరుకోబుద్ధీ కావడం లేదు. ఆ! ఏమన్నాడు. గర్భవిచ్ఛేదం చేసుకోకపోతే కృష్ణలో దూకి కనూ చావమన్నాడు. ఇన్నాళ్ళూ కట్నం కోసం ఆగాను. మంచి ఛాన్సు దొరికేవరకే నీతో. నీకోసం అరలక్ష ఆస్తి. నీకంటె అందమైన బంగారు బొమ్మని కాదనమంటావా? నిన్నే నమ్మి మడిగట్టుకూర్చోడానికి నీ అంత ఫూల్‌ని అనుకొన్నావా? అయినా ఇంకెవరితో తిరిగావో? ఈమూడలే కదూ అన్నాడు. ఇంకా ఏమన్నాడు? అబ్బ ఏమో. గుర్తొచ్చివావడం లేదు. ఆఖరి మాటలకేగా తల పగలగొట్టుకోవాలనిపించింది, ఈ పనిమీద

డాక్టర్ దగ్గరకి రావాలనిపించిందీను. అంత మోసపోయాక ఆ బింబానికి ప్రతిబింబాన్ని ఇంకా తనలో ఎట్లా రూపుదిద్దుకోనిస్తుంది? పెళ్ళికి తను ఎక్కడ అడ్డుపడుతుందోనని ఎంత తీపిమాటలు చెప్పాడు. మేకపిల్ల కసాయివాడిని నమ్మినట్లు అన్నీ నమ్మింది. ఇప్పుడు ఎక్కడయినా కనిపిస్తే ఏం చెయ్యాలనిపిస్తోంది? ఏమైనా అతి తేలిగ్గా చేసెయ్యగలదు. ఇప్పుడు ఏంచేస్తూ వుండి వుంటాడు? మనుగుడుపులకి అత్తగారింటికి కదూ వెళ్ళాడు? మూడునిద్దల్లు చేసిరావడానికి. నిద్దర మంచం మీద వున్న వాడిని ఉన్నపళంగా బజార్లోకి లాక్కురావాలని పిస్తోంది. ఏదో చేసెయ్యాలన్న కసి. తపన. తను లేకపోతే బ్రతకలేననికదూ అనేవాడు. తన కళ్ళు రెండూ రెండు పారిజాతపుష్పాలట. బుగ్గలు పుణుకుతూ ఏమనేవాడు? చిదిమి తనింట్లో దీపం పెట్టుకోవాలనుందట. బ్రతుకునే బుగ్గిపాలు చేశాడు. ఏది. ఏమయింది? ఎందుకంత పనికిరానిదాన్ని చేశాడు? తనూ తెచ్చుకొంటోందిగా నెలకు ఏడు వందల రూపాయలు. ఒకసారే కాష్ కావాలికాబోలు క్యాష్. జీవితం ఒక వ్యాపారం అయిపోయింది. అబ్బ! ఇంకో పెథిడిన్ ఇస్తే బావుణ్ణు—ఇంకొంత సేపు హాయిగా పడుకోవచ్చు. అప్పుడే డిశ్చార్జి అయి బయటకు పోబుద్ధవడంలేదు. తనకుమారాలోచన లేకపోవడమే కారణం—ఇంత పెద్ద ఎదురుదెబ్బ తింది. మాటల గారడీలోపడిపోయింది తను. దబ్బుమనిషిని ఇంత దగాచేస్తుందనుకో లేదు. నాలుగు సంవత్సరాలు యధేచ్ఛగా తాళికట్టిన భార్యలా కాపురం చేశాడు. పెళ్ళికి కప్పదాటు వేశాడు. ఆలోచనలతో మనసంతా కలతబారిపోయింది. ఎవరి ఓదార్పు తనకు దొరకదు. అట్లా ఆశించే హక్కు కూడా తను కోల్పోయింది. అబ్బ. మళ్ళి అగాధంలో పడిపోతున్న అనుభూతి. మెదడు. శరీరం మొత్తం బాధలో కరిగిపోయి చిక్కి శల్యమై కృశించి చివరికి చుక్కంత అయిపోతే ఎంత బావుణ్ను. అమీబా అంత అయిపోతే? మగతలోనే పెదాలమీద చిన్ననవ్వు. ఇంక లాభంలేదు. తన ఆలోచనలు తనకే విచిత్రంగా వున్నాయి.

వెంటనే ఒక సైక్యాట్రిస్టుని కన్సల్ట్‌చేసి బ్రైన్ వాష్ చేయించుకోవాలి- పాపం పోవడానికి పుణ్య నదుల్లో స్నానం చేసినట్టు. కాకపోతే ఏదో చెయ్యరానినేరమో. మరింకేదో చేసేట్టుంది తన స్థితి చూస్తుంటే. తనకు పూర్తిగామతి స్థిమితం తప్పకముందే ఆ డాక్టర్ని కలవాలి. మనో నిబ్బరం కలిగి స్థిరపడాలి. చిన్నతనంలోనే విధవలైన వాళ్ళు ఎంతమంది లేరు? మోసగింపబడ్డానే గాని ఎవర్నీ మోసం చెయ్యలేదు. మెదడు మొద్దుబారినట్టుంది. క్రొత్త జీవితాన్ని ప్రారంభించడానికి అన్ని శక్తులు కూడదీసుకొని.డాక్టరు దగ్గర సెలవు తీసుకోవడం కోసం తూలుకొంటూ లేచింది గంగ.

## స్వరూపం



నేనెవర్ని!
విజరూపం ఏమిటి?
నే తండ్రినా?
తల్లినా?
అన్ననా?
తమ్ముణ్ణా?
అక్కనా?
చెల్లి నా?
దారినపోయే బాటసారినా?
గురువునా?
శిష్యుణ్ణా?
రాముణ్ణా?
రావణుణ్ణా?
చూపరుల మనసులో
పీడనా?
అమృతాన్ని
హాలాహలాన్ని?
సిరినా
దారిద్ర్య దేవతనా?
వారి వీరి పుత్రెల
ప్రేమానూయల
రూపాన్ని?
ఈ దేశస్థుణ్ణా?
ప్రవాసినా?
పుట్టింటివాణ్ణా?
మెట్టినింటి వాణ్ణా?
అందరి భావాల
అలల్లో
నౌకనా?

—గోటేటి బాలకృష్ణమూర్తి

## దీపావళి కేక్

**కావలసిన వస్తువులు:**

తాజా మైదా—200 గ్రాములు. పంచదార 250 గ్రాములు. గోవా—100 గ్రాములు. డాల్డా—200 గ్రాములు. యాలకులు-5 గ్రాములు. మిఠాయి రంగులు-ఆకుపచ్చ, ఆరంజి (ఒక్కొక్కటి చిటికెడు- కొద్ది నీళ్ళలో వేర్వేరుగా కలిపి వుంచుకోవాలి)

**తయారుచేసే విధానం:**

బాణలిలో డాల్డావేసి బాగా వేడి కాగానే క్రిందికి దించి మైదావేసి వేయించి కమ్మని వాసన వచ్చాక అందులో గోవా వేసి బాగా కలిపి వుంచుకోవాలి. తర్వాత యాలకుల పొడి వేయాలి. ఆ తర్వాత కంచు గిన్నెలో గాని. దళసరిగా వున్న స్టీలు గిన్నెలోగాని పంచదార తీగపాకం చేసుకుని పొయ్యి మీదనుంచి దించి— తయారు చేసి వుంచిన మైదా ముద్దను అందులో వేసి చెయ్యి విడవకుండా కలపాలి. ఆ గిన్నెవేడికే యీ మిశ్రమం గట్టిపడుతూ వస్తుంది. గట్టిపడే తరుణం చూచి దాన్ని ఐదు భాగాలు చేసుకుని.ఒక భాగంలో కలిపి వుంచుకొన్న ఆకుపచ్చ రంగునీళ్ళు పోసి బాగా కలిపిన తర్వాత ఒక పళ్ళానికి నెయ్యిరాసి అందులో వేసిసమానంగా సర్దాలి.దానిపై ఏ రంగు నీళ్లా కలపని(తెల్లని)రెండో భాగాన్ని వేసి చక్కగా సర్దాలి. దానిపై. ఆరంజి రంగు నీళ్ళు పోసి బాగా కలిపి మూడో భాగాన్ని పై సమంగా పరుచుకుని వుండేలాగ సర్దాలి. దానిపై రంగు వేయని(తెల్లని)నాలుగో భాగాన్ని వేసి సర్దాలి. దానిపై ఐదో భాగాన్ని మళ్ళి ఆకుపచ్చరంగు నీళ్ళు పోసి బాగా కలిపి దానిపై పరచిపెట్టాలి. చల్లారిన తరువాత కేకులుగా కోసి తీయాలి. ఈ కేకులు రంగు రంగులుగా చూడముచ్చటగా. రుచిగా వుంటాయి.

—ఎస్. ప్రేమకుమారి